ఆంధ్రభూమి వినోదవార్షికసంచిక

ఆదివారం 10-11-1963

సీరియల్ నవల:

రంగపతి

5

భగీరథమూర్తి భార్య శ్రీనివాసమ్మ భగ్న సంస్కరణలో దేనికీ అభ్యంతరం పెట్టలేదు. భర్త, బరువు నగలు తీసివేసి తేలికవాటి వేసుకో మన్నప్పుడు, ఇత్తడి దేవుళ్లను కడగడానికి బూబుల పనిమనిషిని పెడతానన్నప్పుడూ తనలో సాటు కూర్చొని చేబిల్ మీద్దు తీసుకోమన్నప్పుడూ ఏ విషయంలోనూ ఆమె పల్లెత్తు మాట అనలేదు. కాని తన కూతురుకి "జూలి" అని పేరు పెడతానన్నప్పుడు మాత్రం ఎన్నో విధాల వ్యతిరేకించింది. ఆ పేరు వద్దు ఏ తెలుగు పేరైనా పెట్టండి అనిఎన్నో రకాలుగా ప్రార్థించింది. సావిత్రి, పార్వతి, ధనలక్ష్మి మొదలైన దేవతల పేర్లు మోటుగా ఉంటేవాటిని తీసివేయండి. స్వరాజ్యము, కస్తూరి మొదలైన రాజకీయపు పేర్లు పనికి రావనుకుంటే వాటినీ తీసివేయండి ఇప్పుడెన్నో ఎంచక్కని కొత్త పేర్లు వస్తున్నవి. ప్రభ, సులేఖ, కోమలి, అరుణ, వాటిలో ఏదో ఒకటి మీకు వచ్చింది పెట్టవచ్చు. "జూలీ" మాత్రం వద్దు అని నెత్తినోరు పెట్టకు మోగింది. కాని భగీరథమూర్తి ఏమీ వినిపించుకోలేదు. ఇలా అన్నాడు: "మేము ఎంత అబ్బాయిలు పడుతున్నా నిన్నుమాత్రం ఏ సంస్కరణకూ గురిచేయకుండా వదలి పెడుతున్నాము. అందుకే సంతోషించు. అసలు నీ నిర్మాణంలోనే దేవుడు తప్పటడుగు వేశాడు. నీవు వచ్చి భారతీయురాలివి. నిన్ను ఎలాసంస్కరించినా ఇంగ్లీషువాళ్ళ కెప్పటికీ కాలేవు. ఆ సంగతి నాకు ముందుగానే తెలుసు. మా యిట్లు అనే యూరోపియన్ శ్వేత సామ్రాజ్యంలో ఒక సీగోళ్ళ కాలనీలా నీవున్నావు. మా అమ్మాయి లేడీడాక్టరు అవుతుంది. లేడీ డాక్టరుకు కావలసిన ఆకారం కూడా ఉంది. మామ్మయి అందరితోనూ ఇంగ్లీషులోనే మాట్లాడుతుంది. నీతోనూ ఇంగ్లీషులోనే మాట్లాడుతుంది. కాని నీకు ఒక సౌకర్యం ఇస్తున్నాము. నీవ్ తిరిగి ఇంగ్లీషులోనే మాట్లాడాలి అన్న నిర్బంధం ఏమీలేదు. కనీసం ఇంగ్లీషు మాటలుఅర్థం చేసుకునే స్థితిలో అయినా ఉండు. "జూలీ" అనే పేరు ఉచ్చరించడం వల్ల ముందు నీకు ఇంగ్లీష్ పట్ల ఉన్న విముఖత తొలిగి పోతుంది. ఆ తరువాత మాతో వ్యవహరించడంలో నీకు ఏమీ ఇబ్బంది ఉండదు." ఇలా భాషా శాస్త్రం మన శాస్త్రం రెండింటినీ కలిపి తీసిన గుజ్జు శ్రీనివాసమ్మ ముందు పెట్టాడు. భర్త మీద నమ్మకానికి శ్రీనివాసమ్మ విస్తుపోయింది. ఏమైతేనేం భగీరథమూర్తికి మొట్టమొదట పుట్టిన అమ్మాయి జూలి అయింది. ఆ అమ్మాయి ఇప్పటికి పదేళ్ల నుండి ఆ పేరుతోనే పెరుగుతుంది.

రంగపతికి మళ్ళీ అదే చిక్కు. ఆయన నోటి నుండి ఎన్నో వింత పేర్లు ఉచ్చరించుతూ ఉంటాడు గాని "జూలీ" అని చెప్పవలసి వచ్చినప్పుడు ఆయన పడే పాట్ల ఇంతా అంతా చెప్పడానికి వీలుండదు. జూలీ అని చెప్పవలసినప్పుడు అరున ప్రాచీన సంస్కారమంతా కళ్ల ముందు గిరాగిరాతిరిగి కూలబడుతుందా అన్నట్లుంది. ఆయన 56 లడురాల మేళనంలో ఎన్నో పేర్లుపుట్టడంచూశాడుమిగాని, "జ"కు ఉత్తమిస్తే "జూ" "ల"కు గెడ్డి గుడికి దీర్ఘమిస్తే "ళ" అనే రెండు అక్షరాల సంయోగానికీ, మన దనీ, దాన్ని కొడితే అది వెలుగుతుందనీ భారతదేశానికీ మధ్య నున్న దూరం ఏడు వేల మైళ్లనీ ఆయన వైద్య బుద్ధికి ఎప్పుడూ తోచలేదు. "జూలీ"అన్నశబ్దం ఏడు వేల మైళ్ల దూరం నుంచీ సప్త సముద్రాలు దాటి తన దొడ్డిలో ప్రవేశించిఎంతోవిచిత్రమైన మనోవికారాన్ని రేపుతుంది. జూలమ్మ, జూలీలో ఉన్నది అక్షరంన్నర తేడా. కాని వాటి మధ్య దూరం ఏడువేల మైళ్ళు. ఎంతఆశ్చర్యం రంగపతి జూలీని గురించి ఏమైనా చెప్పదలచుకున్నప్పుడు నానా తిప్పలు పడి మరే అదుందిచూడాలి....అదే... అది.... మా మూర్తి కూతురు....అంటూ అదీ అదులు పదులుగా పొడిగించుకుంటూ పోతుంటే మధ్యలో నందనం వచ్చి "జూలీనా" అంటుంది. ఆ....ఆజూలమ్మే అని ఒక నిటూర్పుపొందుతాడు. నందనం పకపకా నవ్వుతుంది "ఊ నవ్వేవుంటేద్దూ నీ పేరేమిటి? నందనం. నందనం పారిజాతమున్న, వనాలూ పర్వతాలూ మీ నాన్నా పెట్టారుగా పేరు" అని కసురుతుంది. వాళ్ళమ్మ సూర్యకాంతమ్మ, అన్న కూతురు పేరును వెనకాల వేసుకుని. ప్రక్కనే ఉన్నఅంతోనిది మెల్లగా అందుకుంటాడు. "నందన మంటే ఏమనుకున్నావు. నందన వనం దాంట్లో కల్పవృక్షాలు, మందారాలు, పారిజాతాలు ఎన్నో ఉన్నాయి. నీవేమైనా సరే దనీ, దాన్ని కొడితే అది వెలుగుతుందనీ అబ్బా! ఎంత కొత్త పని!! పంపుగొట్ట లైటు వెలిగించి మడేలు పక్కవాళ్ళ మొఖాల వంక చూసే వాడు. వాడి గారపట్టిన పళ్ళు లైటు వెలుతురులో ధగధగలాడిపోయేవి. వాడికి ఆపని చెప్పుంటే నౌకరీలాగా ఉండేది కాదు. ఏదో మ్యాజికు చేసినట్టుగా ఉండేది. ప్రజల్లో ఆ వస్తువుని గూర్చి ఆశ్చర్యం ఉన్నంత వరకూ అది మ్యాజిక్కే. కొత్తగా రైళ్లో ప్రయాణం చేసే వాడికి మొదట కొన్ని రోజులు ప్రక్కనున్న చెట్లు గిరగిరా తిరుగుతూ ఉంటాయి. తరువాత చెట్లే తిరగవు. తలకాయతిరుగుతుంది. చాకలి మడేలుకు ఇక్కడదాలా సుకుమారమైన పనులు దొరికాయి. పాత భాషా దారులు ఎన్నోసార్లు వీడిని మళ్ళీ తమ పనిలోకి రమ్మన్నారు. కాని వాడు వెళ్ళలేదు.

చాకలి మడేలుతో పాటు భగీరథ మూర్తి ఇంట్లో పనిచేసే మరొక మనుష్యుడున్నాడు. అతడు నీళ్ళుతెచ్చే పాన కాలు. మూర్తి గారికివాడుపదికావిళ్ళు కాలవ నీళ్ళు పోస్తాడు. రెండు కావిళ్ళు మంచి నీళ్ళు పెద్ద బావి నుంచి తెచ్చి పోస్తాడు. తతిమ్మా దొడ్డిలోని వాళ్ళందరికీ ఒక్కొక్క మంచినీళ్ళ కావిడిపోస్తాడు మూర్తి గారు ఒక్కరే వాడికి పదిరూపాయలు ఇస్తారు. నీడు నీళ్ళు తేవడం ఒక అద్భుత దృశ్యం. మూర్తి గారు వీడికి ఒక కావిడి చేయించి ఇచ్చాడు. ఆ కావిడి అన్ని విధాలా మనకావిడి లాంటిదే. కాని దాని మీద ఒక సెకలు వెలు అమర్చబడి ఉంది. ఉదయం ఐదింటికే సైకిలు వెలుగుమోగుచుకుంటూ రుగులు మీద వస్తున్న పానకాలు కావిడినిచూస్తే కావిళ్ళు మోసే కార్యంలో ఏదోవిప్లవం రాబోతుంది అనుకుంటారు. ఆ ఊరు వాళ్ళు పానకాలు కావిట్టి చూచి అదిగో ఎక్సుప్రెస్సు కావిడి వస్తుందంటారు. వాడికి చూపు కూడా పరిస్థితి కనపడదు. వాడు గణగణ మోగించుకుంటూబయలు దేరుతున్నప్పుడే వాడి కావిడి క్రింద ఎవరైనా పడితే ఫెరుఇంజను కింద పడితే ఎలాఫిర్యాదు లేదో అలాఫిర్యాదు లేదు. వాడు సైముకు వచ్చి నీళ్ళు తేవలసిన వాళ్ళ ఇంటి ముందు నుంచుంటాడు వాళ్ళు దడదడలాడుతూ కడవలు అక్కడ పెట్టాలి. అలా పెట్టకపోయారో ఇక లేటుతేళారో ఇక ఆరోజుకు వాళ్లకు పానకాలు పుట్టవు దక్కేది నున్న. పొనుమరి. ఎక్సుప్రెస్సు లేటుగా వచ్చిన వాళ్లను ఎక్కించుకు పోతుందా ఏమిటి? ఎక్సుప్రెస్సు కంటె వాడేం తక్కువ అన్నాడు. పంక్చ్యుయాలిటీలో పానకాలను మించిన వ్యక్తి మరొకడు దేశంలో లేడు. పంక్చ్యుయాలిటికి ఎక్కువ గౌరవం ఇచ్చే దేశంలో చదువుకు రావడం వల్ల భగీరథమూర్తి ఎప్పుడూ ఇలాంటి మెరికల్లాంటి వాళ్లనే ఎన్నుకున్నాడు. ఎన్నికలో అతను బాలా జాగ్రత్త వహించే వాడు. అసలు పానకాలు అనే గడియారాన్ని భగీరథ మూర్తి ఎలా ఎక్కడ పట్టుక వచ్చాడో అనే దానికి ఒక చిన్న కథ ఉంది. విడుగుంటూరు స్టేషనులో గొరికాడు మూర్తికి. వాడ్ని గుంటూరు స్టేషను

[మిగతా 6 వ పేజీలో]

దుర్గానంద్

కోరుతో మా నందనం ఇచ్చి వేస్తుంది. అమ్మాయి నందనం దీనికి నాలుగు వేడి వేడి తన్నులు కావాలంట ఇచ్చివెయ్యి. నందనం ఇంకా పకపకా నవ్వుతుంది." ఏమనుకున్నావు మరి మానాన్న పెట్టిన పేరంటే.... "నందనం"....అహా.... ఎంచక్కని పేరూ. మీ అన్నయ్యా పెట్టాడుగా "జూలీ"అంభోనిధి కూతురుమాట ఎత్తుకొని ఇలాఅంటాడు: "వీళ్ళన్నయ్య సామాన్యుడు అనుకున్నావా అమ్మా. కూతురు పేరు ఆలోచించే పెట్టాడు. వీళ్ళన్నయ్య కూతురికి జడ వేసుకోవడానికి జుట్టుందా?" "లేదు వాళ్ళ నాన్న కత్తరించాడుగా" "ఇకనేం జుట్టు లేదు, గుర్రపు జూలు ఉంది. జూలు ఉంది గాబట్టి జూలీ" అంభోనిధి వ్యుత్పత్తి అర్థం కూడా తీశాడు. నందనం ఆమాట పట్టుకొని జూలు ఉంది గాబట్టి జూలీ, జూలు ఉంది గాబట్టి జూలీ అని నాలుగు గంతులు వేసింది.

చాకలి మడేలు భగీరథ మూర్తిగారి ఇంటి నౌకరు. వాడుతనజాతభాషాలాలన్నీ వదిలిపెట్టి ఈయన దగ్గిర నౌకరికికుదురుకున్నాడు. పెట్రోమాక్సు లైటు తుడవడం, వెలిగించడం విదేశీ మొక్కలకు నీళ్ళు పోయడం, మూర్తిగారికి గెడ్డం సామాన్లు అందించడం, కుక్కలకు బిస్కట్లు తినిపించడం మొదలైన పనులు చేస్తూ ఉండేవాడు లండను వెళ్లి వచ్చినంత ఫీలయే వాడు. ఎన్నో సంవత్సరాల నుండి మడేలు ఊళ్ళో వాళ్ళ ముందికి గుడ్డలు ఉతుకుతున్నాడు. అవే మూటలు, అవే రేవులు అలాగే మడతపెట్టి ఇవ్వడం, ఇంత మంది ఈ ఊళ్ళో ఉన్నారు కాని ఎవరైనా పాత పనులు తీసివేసి కొత్త పనులు చేసే పద్ధతి నేర్పారూ? పెట్రోమాక్సులైటు అనేది ఒకటి ఉంటుందనీ, దానికి పంపు ఉంటుం

లండనీ యాత్రిక శిక్షణ పొందుతున్న కెప్టెన్ ఎడ్వర్డ్ డ్రైట్. ఇతని వయస్సు 26 సంవత్సరాలు, కాలిఫోర్నియాలోని బర్కర్డ్ వద్ద ఈ యువకుడు "ఖగోళం"లోని తన యాత్రామార్గాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

"శుక్రావలోకనం"

సింహావలోకనం అంటే,- సింహం పర్వతంపై నిలబడి కిందకి అరణ్యాలోకి చూస్తే అరణ్యంలో ఏ మృగం ఎలా ఎక్కడ సంచారం చేస్తున్నదీ అర్థమయ్యేదట! అది ప్రాథమికదశ. తర్వాత ఇంగ్లీషు భాషాసాహచర్యంవల్ల మనుగృహావలోకనం (బర్డ్స్ ఐ వ్యూ) నేర్చుకొన్నాము. ఇప్పుడు విజ్ఞానశాస్త్రాభ్యుదయంవల్ల "శుక్రావలోకనం" అంటే శుక్రగ్రహంలోంచి మన ఈ మట్టి పుండమీదికి చూడడం నేర్చుకోవాలి.

అలా చూస్తే—

"పాలపుంత"అనబడే (మిల్కీ వే) పెద్ద తేజస్సు తీర సముద్రాలెన్నో వున్నాయి. ఆ తేజస్సముద్రాల అవయవాలుగావుండే ప్రతిచిన్న తేజఃకణమూ. అనేక గ్రహోపగ్రహాలతో కూడిన ఒక

తెలకపల్లి విశ్వనాథశర్మ

పెద్ద (మరదృష్టితో) సూర్యనారాయణ అలాంటప్పుడు అదులో మనభూమి, దాంట్లో కాంగ్రెసు టిక్కట్టు దొరకకపోవడమే ఒక గెలాక్స్ ప్రాబులంగా భావించే మనం, ఎక్కడున్నామో వెతుక్కున్నా కనపడం, శుక్రావలోకనాని కనలే కనపడము. అభిమన్యుడు ఒకే బాణంలో చెట్టుఆకు లన్నీరాల్చి ఐదు మిగిల్చినాడట! "ఐదు ఎందుకుమిగిలించావురా?" అని కృష్ణ పరమాత్ముడు ప్రశ్నిస్తే, "అవి మా నాన్నగారు" అన్నాడట! "మరి నేనెక్కడపోతిరా?" అని మళ్ళీ ఆ మేనమామను కాశేసిన మేనమామ అడుగుతే, "ఆ కిందపడిన ఆకుల్లో ఎక్కడ్లో వుంటావు. వెదుక్కోపోమ్మన్నాడట."అట్లావుంది. ఈ కథ.

ఈ కనపడే సూర్యనారాయణలూ, పాలపుంతలూ, ఇంకా కనపడని ఎన్నో పదార్థాలూ అన్నీకలసి ఒకే ఒక పెద్ద పదార్థం, దీనికి కిందికీ పైకీ ప్రక్కలకూ అంతంలేకుండా ఒకటిలేదు కనుక దీని తరువాత బయట ఏమిటి అనే ప్రశ్నే లేదు. అంతా ఏమున్నా లోపలే "లోపట్లో ఇంకా లోపట" అనేదివుంటే వుండవచ్చుగాని, "బయట్లో ఇంకా బయట" అనేది వుండేఅవకాశం ఇంకా కనపడడం లేదు. ఇవన్ని కదులుతున్నాయి తిరుగుతున్నాయి అంటే అదంతా లోపలేమన శరీరంలో ఆహారం, రక్తం మొదలైనవి సంచారం చేసినట్లన్నమాట! కాబట్టి మనం ప్రకృతిని ఇయిస్తున్నా మనకావడం భ్రమ అన్నమాట! ఎందుకంటే ఈ సమష్టి ప్రకృతికంటే వేరయి కొత్తగా ఎక్కడ్నుంచో మనఊడిపడలేదు గదా! "మన లోటనవేలి కొన దాని మొదలునే జయించింది." అనడం బాగుంటుందా? మనలో నిరంతరం ప్రాత జీవకణాలను తింటూ కొత్త కొత్త జీవకణాలు పుట్టుంటాయి. వాటికంటె భిన్నమైన ధాతువులు పుట్టుంటాయి. అవి ఒకదాన్ని ఒకటి గెలుస్తున్నా యనుకుంటామా? పైగా మనం "ఇతరొప్ప ప్రధానులం, అంతా మాకే, మాకోసమే" అనుకొన్నా, ఆ కార్యక్రమాలపై మనకేమైనా వెత్తన ముందా? మన రక్తకణాలపై మనకు అణుమాత్రమూ అధికారం లేకున్నా, ఇతరుల నేత్తిపై మాత్రం అధికారం లేకపోయినే అని ఒకటే పడుపు.

మళ్ళా ప్రస్తుతాంశానికి వద్దాం. అలా అక్కణ్ణుంచి నన్నని మట్టి రేణువులా కనపడే ఈ గోళంమీద ఒకపెద్ద కథ దీని పైపొర పైభాగం నిలకడగా వుండక తిరుగుతుంది అంటే మనమంతా (అంగమ ప్రాణులు) తిరగడమన్నమాట! ఈ రేణువులోపలిభాగం గట్టిగావుండి, ఉపరితలంలో ఆరోవంతు గట్టిగా, ఐదు వంతులు ద్రవంగా (సముద్రాలు) వుంటుంది. ఈ రేణువుచుట్టూరా ఆకాశంలో కూడ కొంత మేర, ఆ ద్రవ పదార్థం కంటే ఇంకా పలుచని (గాలి) పదార్థం వుంటుంది. ఆ ద్రవ (సముద్రాలు) పదార్థంలోను, ఈ పలుచని (గాలి) పదార్థంలోను. ఆ భూరేణువు

[మిగతా 4 వ పేజీలో]

మేలుకొన్న మానవత్వం

అదీ, యిదీ అనకుండా అన్ని అలాచారాలూ విచ్చలవిడిగా మావటణంలో విహారం చేస్తున్న రోజుల్లో ప్రజలకు నిద్రాహారాలు లేవినాయి. దీనికటిపడితే పరిత్రాగులోకులు (మద్య నిషేధం అమలులో చేపువ్వా) నడిబజార్లు గుతకు తినుకు సేవారు. ప్రొద్దుపోతే పరిక, చోరులకూ, జారులకూ నిర్భయ సంచారం మొదలయ్యింది. మెయిన్ రోడ్ల సెంటర్లలోని బడ్డీకొట్ల గ్రుడ్డిదీపపు కాంతుల్లో "టపెనిగ్", "క్లోజింగ్" నెంబర్లు మెగస్తూవుండేవి. పగటి లాభాలుచాలక నికటి వ్యాపారానికి కన్నుల్లో వత్తులు వేసుకొని కాపలాకాస్తు డేవాడు వ్యాపారస్థులు. ఊరోజు ఆ పేటలో ఇన్నివరలు పోయినవంటే మర్నాడు మరోపేటలో వందలూ, వేలు రొట్టెం మా యమైపోయేది. పోలీసుశాఖకు కష్టతరమైన పరిస్థితి ఏర్పడిందన్నారుఅందరూ. ప్రభుత్వానికి వందలకొలది మహజర్లు వెళ్ళినయ్ సత్రమదర్యకోసం.

పరిగా ఈ పరిస్థితుల్లో ఇన్స్పెక్టర్ అశ్వత్థామను మావట్టణానికి మార్చారు ప్రభుత్వంవారు. నిండా రెండు నెలలు తిరక్క ముందే పట్టణం పరిసరాలలో అశ్వత్థామపేరు నలుగురినోళ్ళలో నానిపోయింది. నేరస్థులకూ, దోషులకూ సింహస్వప్న మైపోయింది ఆయన పేరు. ఎక్కడి అరాచకాలనక్కడ కట్టివేశాడు. కొందలు దుండగులు అతన్ని అంత మొందించాలని పట్టువట్టారనీ, కానీఏమీచేయలేకపోయినారనీ, అనేక కథలు చెప్పుకుంటూవుంటారు పట్టణవాసులు.

అలాంటి ప్రజారక్షకుడూ, ప్రాణాలైనా లెక్కచేయక కర్తవ్య నిర్వహణకే జీవితాన్నర్పించ సిద్ధపడే ఇన్స్పెక్టరు అశ్వత్థామ; కేవలం ఏదోవిషయాన్ని గురించి ఆలోచిస్తూవాంతకుడు కాగోరాడంటే నమ్మలేకపోయాను నేను.

అశ్వత్థామకూ, నాకూమధ్య వున్న పరిచయం కేవలం స్నేహపూర్వకమైనదే అయినా, పోలీసాఫీసరుగా కాకుండా, వ్యక్తిగత జీవితానికి సంబంధించినంత వరకూ నాకు తెలియని రహస్యాలు అతనివద్ద ఉండేవికావు. ఉద్యోగ ధర్మనిర్వహణలో మనిషిగా తిరుగుతున్నాడే కాని, పదిహేనురోజులక్రితం తల్లి మరణించిన దుఃఖం అతని హృదయాన్నింకా దహిస్తూనేవున్నది. "మొన్న నే డ్యూటీలో ప్రవేశించినవాడికి యింతలో ఏమొచ్చింది!... ఏమిటి ప్రళయం? అని ఆలోచిస్తూవే. "రామయ్యా, ఇన్స్పెక్టర్ గారు అలా కోపంగా వుండటానికి ముందు ఏం చేస్తున్నారు?"— పెద్ద పైవేట్ డిటెక్టివ్ లాగా ప్రశ్నించాను ఎదురుగావున్న రామయ్యను.

"సాయంత్రంవరకూ బాగానేవున్నారండి. స్నానంచేసి బట్టలేసుకోవటానికి పెట్టెతీసి ఏదో కవరొకటి చూశారు బాబూ. అది పుచ్చుకుకూర్చుని చదువుకున్నారు. అంతే, చదవటం పూర్తి అవగానే కోపంగాలేచి పిస్టల్ తీసుకుని "వాడంతు తేల్చుకుంటాను అంటూ మోటార్ సైకిల్ మీద ఎల్లిపోయారండి"

వెంటనే నాకొక అనుమానంకలిగింది, ఆ కవరే దీనికిమూలమని. పెట్టెదీపు అందులో వుంటేమోనని చూశాను. అందులోలేదు. సాలోచనగా రామయ్యవైపు చూడటంతో, అతనన్నాడు.

"దాన్ని డ్రాయర్లో పెట్టేశారు బాబూ".

డ్రాయరులాగామనేను. మామూలు కవర్లోనే చాలా కాగితాలు చిందరవందరగా పెట్టివున్నయ్. అవితీసి చదవటం మొదలెట్టాను.

"జీవితం క్షణ భంగురమనే పెద్దవాళ్ళు నిత్యసత్యం. ఈ తనువు ఎప్పుడు రాలిపోతుందో తెలియదుగదా! నువ్వు నా అవసానదశలో నా యెదుట నిలబడినప్పుడు, తెలియజేయటానికి నాగొంతు పెకలివస్తుందో లేదోనని భయంతో, కొద్దిగా శక్తిగలిగిన ఇప్పుడే ఈ ముఖ్యరహస్యాన్ని వ్రాసిఉంచుతున్నాను. ఇది తెలుసుకుని నీకర్తవ్యం నీవు నెరవేర్చగలిగితే పరలోకంలోవున్నా నా ఆత్మ (అనేది ఒకటుంటే) తృప్తిపడుతుంది. ఈ రహస్యాన్ని ఈనాటివరకూ నీకు తెలుపక పోవటానికి ఒకేఒక కారణం. ఇది తెలిస్తే మధ్యే నీ తల్లిని అనుమానిస్తావేమోననే భయం! ఇప్పుడు నాకా భయంలేదు. నీవు యుక్తాయుక్త విచార మెఱిగిన పోలీసు ఆఫీసరువు. దోషుల్ని శిక్షించి, నిర్దోషుల్ని రక్షించే దయాళ్ళుడివి. ఇక అసలు సంగతి —

అవి మీనాన్నగారు ఫిజిక్స్ ప్రొఫెసరుగా వా లేతలో వుద్యోగంచేస్తున్న రోజులు. మా దాంపత్యపు నందనోద్యానంలో జంటకోయిలలమై, కలకల కాకలీ ధ్వనులతో పలవుపాటలు పాడుకుని పరవశించిపోతున్నరోజులు. రోజులుమూడు పూవులూ, ఆరుకాయలుగా కాక, ఆరు పూవులూ మూడువండ్లుగా పాపిగా దొర్లిపోతున్నయ్. ఆనాటి మాఅనుకూల దాంపత్యాన్ని చూసి అసూయపడని వాళ్ళు మమ్మల్నెరిగిన వాళ్ళలో లేరు. అప్పుడే మా యింటిప్రక్కనే కొత్తగా వల్చి ఒక డాక్టరు ప్రాక్టీసు పెట్టాడు. అప్పుడే డిగ్రీతీసుకున్న వాడైనా పట్టిన కేవల్లా పర్సెస్ కాదటంతో, ఆ వూళ్ళో అతనికి మంచిపేరు వ్యాపించి పోయింది. ఎలాంటి విషరోగానికయినా తన చిరు నవ్వులతో అంతవిషం దాగివుంటవికలలో కూడా అనుకోలేదు.

నా తిరస్కారం అతన్ని రెచ్చగొట్టింది. నామీద పగ సాధించుకోవాలనుకున్నాడు. మొత్తానికి ఆరునెలలు గడచి మీ నాన్నగారు తిరిగివచ్చారు. అప్పు ఆరునెలల గర్భవతిని నేను.... నే విషయాలన్నీ వారికి తెలియజేయాలనుకున్నాను. కాని అయిపోయింది! జరగవలసింది జరిగిపోయింది— డాక్టర్ నిగురించి నన్నుగురించీ అనుమానంకలిగించాడువారికి..... ఈపనిపథకం ప్రకారం డాక్టరు చేసినదనే. పూర్వాపరాలాలోచించకుండా మీ నాన్నగారు అనాథని చేశారు నన్ను. పరిస్థితులూ, పరిసరాలూ నా దోషాన్ని నిరూపిస్తుంటే, వారేంచేయగలరు అంతకంటే? ఆ స్థితిలో నాకు ఆత్మహత్యే శరణ్యమని పించింది. కాని నాలోని నీరూపాన్ని వూహించుకొని, నన్ను నేను వూరడించుకొని, ధైర్యంగా కాలానికి ఎదురీదాను. అప్పట్నుంచీ అష్టకష్టాలుపడి, ఈ బడి పంతులు వుద్యోగంతో నిన్ను పెంచి పెద్దవాణ్ణి చేశాను.

నీకు నాలుగవయేటనే ఆ డాక్టరు విదేశాలకు వెళ్ళాడు. తర్వాత తర్వాత నేను మీ నాన్నగారికి ఎన్నో వుత్తరాలు వ్రాశాను. నేను నిర్దోషినని. కాని వారి నుండి నాకు జవాబులు వచ్చేనివావు. నువ్వు హైదరాబాద్‌లో ట్రైనింగు పొందుతున్న రోజుల్లో, పేపర్లో వారి మరణవార్త పడింది! నేనింకేమిచ్చావేది జాబూ? ఏనాటికైనా నన్ను నమ్ముతారనీ, నా నైర్మల్యాన్ని తెలుసుకుంటారనీ ఇన్నేళ్లుబతికినందుకు నిష్ఫలమైంది. తనభార్య "పతిత" అనే మూఢ నమ్మకంతో జీవితాంతం క్రుంగి కృశించిపోయారువారు. నేనుచేశానని నమ్మిన అన్యాయానికి, మళ్ళీ వివాహమన్నా చేసుకోకుండా గడిపారువారు. ఏమైనా వారు ధన్యులే. నేనే దురదృష్టవంతురాలిని. ఒక వారంరోజులక్రితం డాక్టర్ భీమేశ్వర్రావు విదేశాల నుంచి తిరిగి వచ్చినట్లు, గుంటూరులో స్థిరపడినట్లు పేపర్‌లో చదివాను. నన్ను వారినుండి విడదీయటమే కాక, బ్రతికినంతకాలము వారికి మనశ్శాంతి, సుఖశాంతులు లేకుండాచేసి, జీవితాంతం పతిత అనే బిరుదును నాకు అంటగట్టిన ఆ నిచుడు సుఖభోగాలతో సుఖతూగుతున్నాడని తెలిసి నా హృదయం రగులుతోంది. ఏం చేయాలన్నా, మంచంలోవున్న నేను అశక్తురాలిని. అందువల్ల నీ కర్తవ్యం ఒక్కటే! మన సంసారంలో చిచ్చుపెట్టిన ఆ డాక్టరు—భీమేశ్వర్రావు మీద పగసాధించు. దానికి మార్గం నేను చెప్పలేను. కాని, మరోస్త్రీకి అన్యాయం జరిగే పనిమాత్రం చేయకు. నేను మరణించినా, నా ఆత్మశాంతి అవ్వదే. నీ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తావుకదూ?—

మీ అమ్మ, రాజేశ్వరి."

ముఖాన పట్టిన స్వేద బిందువుల్లో వొకటి, ముక్కుపుటాల మీదుగా జారి కాగితంమీద పడింది. ముఖంతుడుచుకునిలేచాను. నాకూ భయాందోళనలు ఎక్కువైనయ్. ఆలోచించటానికి అవకాశంలేకపోయింది. వెంటనే యింటికి పోయి కారుతీసుకుని బయల్దేరాను నేను కూడా.

కారు "రయ్యిన" విజయవాడకు దూరంగా పారిపోతున్నదే కాని, నా ఆలోచనలు నా బుర్రచుట్టూ పరిభ్రమిస్తూనే వున్నయ్. ఏమిటి పని? అశ్వత్థామ వివేకం, విచక్షణావిడి పగసాధించటానికి వెళ్లాడా? అసలు నే వెళ్ళేపరిస్థితి ఎలావుంటుందో, ఇప్పటికేఅతను వెళ్ళి చాలాకాలం గడిచిపోయింది."

ఏవో, ఏవేవో ఆలోచనలతో నా మేధస్సు కొడిగట్టిపోతున్నది.

ప్రశాంత నిశాసమయంలో దూరదూరంగా విజయవాడ దీపాలు, గతించని అశల్లా కొనవూపిరితో కొట్టుకుంటు

[మిగతా 4 వ పేజీలో]



లండనీ యాత్రకు శిక్షణ పొందుతున్న 9 మంది అమెరికన్లలో ముగ్గురు భారరహిత స్థితిలో ఉనికికి శిక్షణ పొందుతున్న దృశ్యం

సంగీత నాటక అకాడమీ బహుమతులు

దేశంలో వివిధ కళా సాంస్కృతిక రంగాలలో సుప్రసిద్ధ కళాకారులకు కల్పించిన అనేక అవకాశాలలో సంగీత నాటక అకాడమీ ప్రతి సంవత్సరం ఇచ్చే బహుమతులకు క్రమంగా అత్యంత ప్రాధాన్యం వచ్చింది.

స్వాతంత్ర్య సముపార్జనానంతరం భారతదేశంలో సాంస్కృతిక రంగంలో ఘనమైన పునరుజ్జీవనం కలిగింది. దాస్యవిముక్తి అనంతరం క్రొత్తగా కలిగిన కళాతృష్ణ తీర్చుకోడానికి అనేకమంది విద్వాంసులు, కళాకారులు సంగీత, నాట్య నాటకరంగాలపైకి తమ దృష్టి నుల్లించడం జరిగింది. ఫలితంగా అనేక రూపాలు, సంస్థలు ఏర్పడ్డాయి. కళల అభివృద్ధికి ప్రభుత్వం బహుమతులుగా సాయంచేసి ప్రోత్సాహం కల్పించింది. ఇలా కళాకారులు ఏకొద్దిమంది జాతల దయా దర్శనభిక్షపై ఆధారపడవలసిన స్థితిపోయింది. కళాకారులకు మంచి ఆదరణ ప్రోత్సాహం లభించాయి. సంగీత, నాట్య ప్రదర్శనలకు ప్రజలు పేల సంఖ్యలో పోజలై తమ అభిమానాన్ని ప్రదర్శిస్తున్నారు. తత్ఫలితంగానే సంగీత కచేరీలు, నాట ప్రదర్శనలు తరచు ఏర్పాటు చెయ్యవలసి వస్తున్నది.

హిందూస్తానీ, కర్నాటక సంగీత జాతీలలో (గాత్ర, వాద్య సంగీతాలు రెంటిలో) ఉత్తమ ప్రావీణ్యం సాధించినందుకు జాతీయ బహుమతులు ఇవ్వడం ప్రారంభించినప్పటినుంచి గత పది సంవత్సరాలలో సుమారు ఒక వందమంది మహాప్రసిద్ధ సంగీత విద్వాంసులను, నటులకును, సినిమా రంగానికి చెందిన కళాకారులను ఈ విధంగా గౌరవించడం జరిగింది.

మరో నాల్గు సంవత్సరాల తర్వాత భరతనాట్యం కథకళి కథక్, మణిపురి ఈ నాల్గు శాస్త్రీయ నాట్య రీతులు, మరొకవంక నాటక రచనకు, నటనకు బహుమతులు ఇవ్వడం ప్రారంభించారు.

దేశంలో కళలను, సంస్కృతిని అభివృద్ధిచేసేనిమిత్తం భారత ప్రభుత్వం నూరు జాతీయ అకాడమీలను ఏర్పాటు చేసింది అవి ఇవి నాటక అకాడమీ, లలితకళా అకాడమీ, సాహిత్య అకాడమీ.

నాట్య, నాటక, సంగీత, లలిత కళా సాహిత్య రంగాలలో ఈ సంస్థలు నిర్వహించిన కార్యక్రమాలకు మంచి ప్రోత్సాహం అభించడమే కాక వీటి మూలంగా దేశంలో వివిధప్రాంతాలలో సాంస్కృతిక రంగంలో క్రొత్త దోరణులకు సాధించిన నవ విషయాలను గమనించి అవగాహన చేసుకొని అభినందించడానికి, తద్వారా జాతీయ సమైక్యతా సాధనకూ దోహదం కలిగింది. వివిధ ప్రాంతాలతో వివిధ కళారీతులను గురించి పరస్పరం తెలియ చేసుకోవడం, ఆయా విషయాలపై పరిశోధన కొనసాగించడం లేంటి కార్యక్రమాలకు కూడా ప్రోత్సాహం కల్పించారు.

ఈ సంవత్సరం నాట్య, నాటక సంగీత రంగాలలో వివిధ శాఖలకు చెందిన 19 మంది సుప్రసిద్ధ కళాకారులకు అకాడమీ బహుమతులు లభించాయి. కళా రంగంలో కృషి చేస్తున్న కళాప్రష్టకు బహూకరించే అత్యుత్తమ బహుమతులుగా వీటికి పరిగణ లభించింది. వేటి కళాకారులు ఈ బహుమతులను సంపాదించడమే ఒక అదృష్ట విశేషంగా భావిస్తున్నారు. ఈ బహుమతులకు జాతీయ స్థాయి లభించింది. కళల పునరుజ్జీవనకూ, సంఘంలో కళాకారునకు సముచిత స్థానం కల్పించడానికీ ఈ బహుమతుల కార్యక్రమ దోహదం చేసికది. భారత రాష్ట్రపతిచే బహుమతులు ఇప్పించేనిమిత్తం ప్రతి సంవత్సరం ఆది నిరాడంబరంగా కాని అత్యుదాత్తమైన పద్ధతిలో సమావేశాలు ఏర్పాటవుతున్నాయి. ఈ సంవత్సరపు బహుమతులను ఈనెల 10వ తేదీన రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రదాన

మావో-సే-టుంగ్: స్వరూప స్వభావాలు

వ్యక్తిపూజావిషయంలో ఈరోజున హిట్లర్‌తో సమానంగా వుంటున్న చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ మావో-సే-టుంగ్ గురించిన రేఖా చిత్రం ఇది.

"మన ప్రపంచంలో, భయం, కోపం, ఉత్సాహం, ఆత్మవంచన, యివితప్ప మరో విధమైన మనస్తాపాలు ఏవీ వుండవు. మిగతా వాటన్నిటినీ మనం వాళ్ళనం చేయాల్సింది. భార్యనిగానీ, బిడ్డనిగానీ, స్నేహితునిగానీ ఎవరినీ నమ్మటానికి ఎవ్వరూసాహసించలేకుండా వుండటం..... అప్పుడే జరుగుతున్నది. భవిష్యత్తులో భార్యలు వుండరు; స్నేహితులు వుండరు కోళ్ళ దగ్గరనుంచి కోడి గుడ్లను తీసుకుపోయినట్లుగా, పిల్లపుట్టగానే తల్లినుంచి ఆ బిడ్డను వేరుచేస్తారు——బంధుప్రేమలు వుండవు."

ఇరవై సంవత్సరాల తర్వాత—"1948" లో సంఘం ఏస్థితిలో వుండబోయేదీ ఊహిస్తూ, జార్జి ఓర్వెల్, ప్రఖ్యాతి వహించిన తన పుస్తకంలో యిలా వ్రాశారు:

అయితే, శ్రీమావో-సే-టుంగ్ ధర్మమా అంటూ, ఈ ఊహాకల్పిత ప్రపంచం చైనా ప్రజా రిపబ్లిక్‌లో నిజ స్వరూపం దాలుస్తున్నది.

చైనాలో ఈనాడు ప్రజలు మావో-సే-టుంగ్ అడుగుజాడలలో నడుచుకోవాలి, అతడు చెప్పినట్లేచేయాలి, అతడు చెప్పినదాన్నే నమ్మాలి. ప్రజానడవడిని గురించి నిబంధనలు యేర్పాటు చేశారు. వీటికి వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తించారంటే అతన్ని శిక్షించటం జరుగుతుంది. దేశంలో వలుమూలలా గూఢచారులు పని చేస్తుంటారు. వీరిచుంచి తప్పించుకోటం దుర్లభం. అందుచేతనే తాను ప్రేమతో చూచేవారి ప్రేమకంటే కామెర్లు యొక్క మంచితనాన్ని పొందటానికే ప్రతివాడు ప్రయత్నిస్తాడు.

ఫలితప్రేమయ్యా అంటే, భయంకరమైన పరిపాలన. ఒకరిపైన మరొకరికి విశ్వాసం లేక పోవటం. ప్రతివారు రెండవ వానిని అనుమానంతో చూస్తుండటం.

ఈ పరిస్థితికి బాధ్యులెవరు? శ్రీమావో-సే-టుంగ్ యిందుకు బాధ్యులని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఈ "గొప్పవ్యక్తి"ని గురించి మనం తెలుసుకుందాము.

ఇప్పటికి 70 సంవత్సరాల క్రిందట 1893 డిసెంబరు 26 న మావో, హోనాన్ రాష్ట్రంలో షావోషాన్ గ్రామంలో జన్మించాడు. ఐదు సంవత్సరాల వయస్సుపటి నుంచీ గూడా యితనికి కర్రిమశిక్షణ అంటే గిట్టేదికాదు. మావో జీవిత చరిత్రను వ్రాసిన ఎమిలియానో అన్న కమ్యూనిస్టు, తన గ్రంథంలో ఈ విషయాన్ని తెలిపారు. ఐదేళ్ళ వయస్సుపటినుంచీ మావో తన తండ్రిని వ్యతిరేకిస్తుండేవాడని అతడు తన పుస్తకంలో వ్రాశాడు మావో సోదరుల్దిరు. అతని సోదరి అతన్ని అనుసరించి, తండ్రిలో పోట్లాడుతుండే వారట.

స్కూలులోగూడా మావో ఛాన్సు వదిలి పారిపోయేవాడట. కన్ఫ్యూషియస్ ఎనలెక్ట్స్‌ను, వాలుగు మహాకావ్యాలను బోధించే అధ్యాపకుడు విద్యార్థులలో కర్రిమశిక్షణను అమలు పరచటం, ఆ క్రమశిక్షణను తప్పినవారిని దండించుటమే అందుకు కారణం.

ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీలో ప్రవేశించి పనిచేస్తున్నపుడు గూడా మావో పార్టీలో ఉన్న అధికారుల ఆదేశాలనుగానీ కోమింటరన్ ఆదేశాలను గూడా పాటించ్చి వారుకూడు పార్టీ విధానాలను అనుసరించక అతడు తనంతట తనే, దాన్ని వ్యతిరేకిస్తూ పని చేశాడు.

చైనాలో కమ్యూనిస్టులు పట్టణాలనే శ్రద్ధతో తీవ్రంగా కృషిచేసి, కార్మికులలో విప్లవం తీసుకు రావటం ద్వారా, సోవియట్‌లన్ని పెట్టుబడిదారీ విధానాన్ని ప్రతిఘటి లాలనీ కోమింటరన్ ఆదేశించింది మావో దీన్ని వ్యతిరేకించాడు గ్రామ ప్రాంతాలలో విప్లవం తీసుకు రావటంద్వారా కమ్యూనిస్టులు అధికారంలోకి రావాలనే తన విధానాన్నే ఆయన అనుసరించాడు.

మావో నిరంకుశ తత్వం కలవాడు కావటంతో, ఎవరైనా తనకు వ్యతిరేకిస్తే సహించలేడు. పరిస్థితులు గూడా ఈ విషయాన్ని రుజువు చేస్తాయి. పార్టీలోను, ప్రభుత్వంలోను ఉన్నత పదవులను ఆక్రమించిన డాక్టర్ హ్సా చింగ్-చెన్, "చెన్ ఇయర్స్ ఆఫ్ స్టార్లు" అన్న చైనాలో కార్మికులకన్న రైతులే ఎక్కువ బాధ్యత వహిస్తున్నారని చెప్పి, కెమోక్రాటిక్ లీగ్ సభ్యుడు లియాంగ్ మావోపై అసంతృప్తి వెలిగించాడు.

మావో వెంటనే మైత్రిభావనను తేలికలోకి లాక్కొని అతన్ని నిందించాడు. ఆ తర్వాత లియాంగ్ "ప్రజా శత్రువు" అయినాడు——రంగం నుంచి అంతర్ధాన మైనాడు

మావో టెటుంగ్ సిద్ధాంతాలను, పద్ధతిని వ్యతిరేకించిన వాడికి ఈ గతి పట్టుతుంది. మావో అనుయాయులకు తివితం పూలపాన్పువలె సుఖప్రదంగా వుంటుంది.

ఇందులో అతిశయోక్తి లేదు. కమ్యూనిస్టు వాయకులందరికీ కులాసాగా జీవనయాత్రం చేయటానికి మంచిమోటారు కార్లు వున్నాయి. చాలా సార్లు వారికి వాటిలో తమ పర్యటనని కూర్చోటానికి "మారతన సరులు" గూడా అభిస్తారు", "స్త్రీ సాహచర్యం విషయంలో అవసరమని నచ్చజెప్పాలి" అతని సమాధానం.

"రాత్రిపూట వచ్చి తలుపులు కొట్టటం" కార్యాచరణలలో ఒకటి. చైనాలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ విధంగా రాత్రిపూట వచ్చి తలుపు తట్టి, నేరం లేకుండానే వారంటులేకుండానే అరెస్టు చేసినవారు చాలా మంది వున్నారు వీరిలో చాలా మందికి ఆ తర్వాత నామాహింసలు పెట్టటం నిర్బంధ శిబిరాలకు పంపటం, లేదా వీరికి మరణదండన విధించటం జరిగింది

ఈ భయంకర పరిపాలన వలన మావోకు తన స్థానాన్ని బలపరచుకోటానికి సహాయపడింది. ఈ విధంగా నానాబాధలుపడుతూ, భయంతో వణికిపోతూ, దీర్ఘకాలంగా కాలం గడుపుతుండటంతో, చైనీయులుకమ్యూనిస్టుల దౌర్జన్యాలను గురించి చెప్పవలసి వచ్చినపుడుగొంతెత్తి మాట్లాడలేక పోతుంటారు.

మావో తప్పులు చేయడనీ, సర్వశక్తి వంతుడనీ సర్వజ్ఞుడు అన్న భావం కలిగించటానికి, చైనాలో వ్యక్తిపూజ శ్రద్ధగా పెంచుతూ వచ్చారు. నిర్దేశకులు, నవలా రచయితలకు, ఇంజనీర్లు, మొదలైన వారు అందరికి పలాపో యివ్వగల గొప్ప మేధావిగా మావోను గురించి ప్రచారం జరుగుతూవచ్చింది. రష్యాలో స్టాలిన్ వ్యతిరేక ఉద్యమం ప్రారంభించినప్పటికి, మావో స్తోత్రి ప్రియుల ఉత్సాహం తగ్గలేదు.

ఇటీవల జరిగిన ఒక సంఘటన, చైనాలో ఈ మావో ఆరాధన వున్నట్లు రుజువుచేయగలదు. చైనాలో మావో ప్రభుత్వం 1968 తో అంతం కాగలదని బౌద్ధమత గురువుగా యిదివరకు పని చేసి, కొద్ది కాలం క్రిందట క్యూటుంగ్ రాష్ట్రంలో ఒక కమ్యూన్‌లో ఒకరు ప్రకటించారు. ఇతన్ని అరెస్టుచేసి, మనిషి ప్రవర్తన సరిచేసే కార్మిక శిబిరాలకు పంపారు. ఇతన్ని గురించి ఇక విటామో లేదో తెలియదు.

శామ్యూల్ బంకర్

వాలి, అతడు చెప్పినట్లేచేయాలి, అతడు చెప్పినదాన్నే నమ్మాలి. ప్రజానడవడిని గురించి నిబంధనలు యేర్పాటు చేశారు. వీటికి వ్యతిరేకంగా ఎవరైనా ప్రవర్తించారంటే అతన్ని శిక్షించటం జరుగుతుంది. దేశంలో వలుమూలలా గూఢచారులు పని చేస్తుంటారు. వీరిచుంచి తప్పించుకోటం దుర్లభం. అందుచేతనే తాను ప్రేమతో చూచేవారి ప్రేమకంటే కామెర్లు యొక్క మంచితనాన్ని పొందటానికే ప్రతివాడు ప్రయత్నిస్తాడు.

ఫలితప్రేమయ్యా అంటే, భయంకరమైన పరిపాలన. ఒకరిపైన మరొకరికి విశ్వాసం లేక పోవటం. ప్రతివారు రెండవ వానిని అనుమానంతో చూస్తుండటం.

ఈ పరిస్థితికి బాధ్యులెవరు? శ్రీమావో-సే-టుంగ్ యిందుకు బాధ్యులని నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఈ "గొప్పవ్యక్తి"ని గురించి మనం తెలుసుకుందాము.

ఇప్పటికి 70 సంవత్సరాల క్రిందట 1893 డిసెంబరు 26 న మావో, హోనాన్ రాష్ట్రంలో షావోషాన్ గ్రామంలో జన్మించాడు. ఐదు సంవత్సరాల వయస్సుపటి నుంచీ గూడా యితనికి కర్రిమశిక్షణ అంటే గిట్టేదికాదు. మావో జీవిత చరిత్రను వ్రాసిన ఎమిలియానో అన్న కమ్యూనిస్టు, తన గ్రంథంలో ఈ విషయాన్ని తెలిపారు. ఐదేళ్ళ వయస్సుపటినుంచీ మావో తన తండ్రిని వ్యతిరేకిస్తుండేవాడని అతడు తన పుస్తకంలో వ్రాశాడు మావో సోదరుల్దిరు. అతని సోదరి అతన్ని అనుసరించి, తండ్రిలో పోట్లాడుతుండే వారట.

స్కూలులోగూడా మావో ఛాన్సు వదిలి పారిపోయేవాడట. కన్ఫ్యూషియస్ ఎనలెక్ట్స్‌ను, వాలుగు మహాకావ్యాలను బోధించే అధ్యాపకుడు విద్యార్థులలో కర్రిమశిక్షణను అమలు పరచటం, ఆ క్రమశిక్షణను తప్పినవారిని దండించుటమే అందుకు కారణం.

ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీలో ప్రవేశించి పనిచేస్తున్నపుడు గూడా మావో పార్టీలో ఉన్న అధికారుల ఆదేశాలనుగానీ కోమింటరన్ ఆదేశాలను గూడా పాటించ్చి వారుకూడు పార్టీ విధానాలను అనుసరించక అతడు తనంతట తనే, దాన్ని వ్యతిరేకిస్తూ పని చేశాడు.

చైనాలో కమ్యూనిస్టులు పట్టణాలనే శ్రద్ధతో తీవ్రంగా కృషిచేసి, కార్మికులలో విప్లవం తీసుకు రావటం ద్వారా, సోవియట్‌లన్ని పెట్టుబడిదారీ విధానాన్ని ప్రతిఘటి లాలనీ కోమింటరన్ ఆదేశించింది మావో దీన్ని వ్యతిరేకించాడు గ్రామ ప్రాంతాలలో విప్లవం తీసుకు రావటంద్వారా కమ్యూనిస్టులు అధికారంలోకి రావాలనే తన విధానాన్నే ఆయన అనుసరించాడు.

మావో నిరంకుశ తత్వం కలవాడు కావటంతో, ఎవరైనా తనకు వ్యతిరేకిస్తే సహించలేడు. పరిస్థితులు గూడా ఈ విషయాన్ని రుజువు చేస్తాయి. పార్టీలోను, ప్రభుత్వంలోను ఉన్నత పదవులను ఆక్రమించిన డాక్టర్ హ్సా చింగ్-చెన్, "చెన్ ఇయర్స్ ఆఫ్ స్టార్లు" అన్న చైనాలో కార్మికులకన్న రైతులే ఎక్కువ బాధ్యత వహిస్తున్నారని చెప్పి, కెమోక్రాటిక్ లీగ్ సభ్యుడు లియాంగ్ మావోపై అసంతృప్తి వెలిగించాడు.

మావో వెంటనే మైత్రిభావనను తేలికలోకి లాక్కొని అతన్ని నిందించాడు. ఆ తర్వాత లియాంగ్ "ప్రజా శత్రువు" అయినాడు——రంగం నుంచి అంతర్ధాన మైనాడు

మావో టెటుంగ్ సిద్ధాంతాలను, పద్ధతిని వ్యతిరేకించిన వాడికి ఈ గతి పట్టుతుంది. మావో అనుయాయులకు తివితం పూలపాన్పువలె సుఖప్రదంగా

బెడిసి కొట్టిన ఆదర్శాలు

రాజు. శేఖరం లా చదువుతున్నరోజు లవి. పైభాగులో డాబా గార్డెన్సు ప్రాంతంలో రెండుగదులు తీసుకుని ఉంటూండేవాళ్ళు.

పక్క భాగంలోనే శేషయ్య మేష్టరు గారుండేవారు. ఆయనది కేరళ అయినప్పటికీ ఆంధ్రలోనే స్థిరపడిపోయారు. రోజు రోజుకు పెరిగిపోయే ధరలు—యింటినిండా చిన్నా పెద్దా అంతా పది మంది ఆయనకు వచ్చే నెల జీతంమీద గడవాలి.

వీళ్ళ అవసరాలూ శేఖర్ ఆలోచించేవాడు, పెళ్ళి చేసుకున్నంత మహాపాపం మరొకటిలేదనీ, అతనిదంతా అదొక తరహాలానే చాలా సరదాగా ఉంటే వాడు, స్నేహానికి ప్రాణం యిసాడు. అందుకే శేఖరం రాజు హృదయంలో శాశ్వతంగా స్థిరపడి పోయాడు

సుగుణ శేషయ్యగారి కూతురు. ఆయన సంతానంలో నల్లా పెద్దది, ఆయన గుండెలమీద కుంపటిలాగా!

ఎప్పుడయినా తీరిక సమయంలో వీళ్ళ గదిలోవచ్చి తనబాధ వెళ్ళబోసుకునేవాడు శేషయ్య మేష్టరుగారు.

"మేష్టరుగారూ ఆపరేషనుచేయించుకోకూడదండీ" అని పలవో యిల్లాడు శేఖరం.

ఆయన నిర్వికారంగా నవ్వేసి ఊరుకున్నాడు "అంతా ఈశ్వరేచ్ఛ!" అన్నట్టు.

తొమ్మిదో కాన్పుకు సిద్ధంగాఉన్న దాయన భార్య! ఆడాయం తక్కువ కాబట్టి ఎక్కువ! ఆ తండ్రి ఏంచెయ్యగలడు యింతమందిని ఎట్లా పోషించగలడు, యీడువచ్చిన పిల్ల యింట్లో పెళ్ళికి ఎదిగి కూచున్నది.

"ఆ కుటుంబంపట్ల సానుభూతి చూపడం తప్ప తను ఏం చెయ్యగలడు. యిటువంటి కుటుంబీకులు ఎన్ని లక్షల మంది యీ శ్రేయోరాజ్యంలో నరకయాతనలు పడుతున్నారో గమనించే దెవరు!" యిదీ రాజు భావ.

ఒకరోజున శేఖరం సినిమాకు వెళ్తే రాజు ఒక్కడే గదిలో ఉన్నాడు చదువుకుంటూ.

శేషయ్య మేష్టరు గదిలోకి వచ్చాడు శేఖరం పడిజాబూ!'

'సినిమాకు వెళ్లాడండీ' అని సమాధానమిచ్చాడు రాజు,

'యివ్వాళ మా అయిదో అబ్బాయి పుట్టినరోజు. అందుకని యింట్లో పస్తో చేశారు. అసలు ఉదయమే మిమ్మల్ని పిలుద్దామనుకుంటూనే మర్చిపోయి స్కూలుకు వెళ్ళాను. మతిమరుపు ఎక్కువయి పోయింది బాబూ ఈమధ్య' అని వెళ్ళిపోయాడు.

పదినిమిషాలు పోయాక, ఒకవళ్ళెం మీద అటుకప్పి తీసుకువచ్చి గదిలో ఒక పక్కగా పెట్టి నిలబడింది సుగుణ.

ఆమె ఆ గదిలోకి రావటం అదే మొదటిసారి అవడంచేత రాజు కంగారు పడ్డాడు. "ఎదురుండి అవన్నీను, మీ అన్నగారికి మరీ చాదస్తం' అన్నాడు రాజు. అతను అన్నమాటలకు సమాధానంగా "పరవాలేదు తీసుకోండి" అని అంటుదేమోననుకున్నాడు. కాని అటువంటిదేమీ జరుగలేదు.

ఆమె నించున్న చోటునుంచి కదలలేదు. నిరీక్షగా ఆమె మొహంకేసి చూసిన రాజు ఆశ్చర్యపోయాడు. సుగుణ పడుస్తోంది! కారణం తెలీదు!!

అసలు ఆమెకు అంత దగ్గరగా చూడటం కూడ యిదే మొదటిసారి. అతని ఆలోచనలు పరిపరివిధాల పోయినయి.

ముందర మేష్టారువచ్చి తనుటంటరిగా ఉన్నట్టు తెలుసుకున్నాడు. ఆ తర్వాత

కథానిక

పలహారం యిచ్చిరమ్మని కూపుర్చి పంపారు తీసుకువచ్చి నామె వెళ్ళిపోకుండ గదిలో నిలబడి పడుస్తున్నది. యిక్కడికి వచ్చి దుఃఖపడాల్సిన అవసరం ఏమిటి? తన సానుభూతి ఆమె కెందుకు?"

'మీ నాన్నగారేమయినా అన్నారా! ఎందుకు పడవడం!' అడిగాడు రాజు.

'నాన్నకాదు ఆయన,పితృవాత్సల్యం ఏ కోశానయినాకాంక్షలేని ఇంత నీచమయిన పనికి పురికొల్పు శాడా ఏ తండ్రి అయినా!'

'ఏమిటి! మీరు చెప్పేది నిజమా! అయోమయ గా అడిగాడు రాజు

'ముమ్మాటికీ నిజం' ఆయనకు కాన అనిపించి డబ్బు కీలం పోయినా పరవాలేదు.

అదిరి పడ్డాడు రాజు.

పెట్టెలో పది రూపాయల కాగితం తీసి ఆమెకుయివ్వబోయి మనస్కరించక గదిలోనుంచి బయటకు వచ్చి మేష్టరుగారి కోసం వెళితాడు, యింట్లో ఒక మూల చాపమీద పడుకుని ఉన్నాడు. పక్కనే భార్య కూచునిఉంది. మిగతా పిల్లలందరూ చిందర వందరగా నేలమీద పడుకుని నిద్రపోతున్నారు.

'మేష్టరుగారూ' అని రాజు పిలిచిన పిలుపున గబగబ బయటికి వచ్చాడు ఆయన, తాము మాట్లాడుకునేమాటలు ఆయన భార్యకు వినపడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఆయన్ను వీధిలో దాకా తీసికెళ్ళాడు.

'డబ్బు కావాలని అడిగితే నేను యిచ్చేవాడినే గదండీ; యింత వయస్సు వచ్చింది మీకు ఎంతోమంది పని వ్యాపారాలకు నీతులు గరపవలసిన మీరే యింత బైచ్యానికి పడిగడతే యిక మిగతావారి విషయం ఏమిటి! పెళ్ళి కావలసిన పిల్లను మీకు డబ్బు సంపాదించే సాధనంగా ఉపయోగించదలుచుకున్నారా! లేలం విలువ డబ్బుతో తూచగలరా మేష్టారూ! అదిపోతేయింకా స్త్రీగాని పురుషుడుగాని జీవించిఉన్నా జీవచ్ఛవమేగాని మనిషిగాతిరిగి మాత్రం ప్రయోజనం ఏముంది చెప్పండి. అంతకంటేము ప్టిఎత్తుకుంటే గౌరవంగదండి! దయచుంచి యికమీదట అటువంటిప్రయత్నం చేయకండి మీరు తొందర పడినా సుగుణ తొందర పడలేదు. అది గమనించండి. యింత వయసువచ్చి మీరు తెలుసుకోని ఎంతోవిలువయిన విషయం ఆమె తెలుసుకుంది వయసుకు చిన్నదయినా!....అందుకు ఆమెనుఅభినందిస్తున్నాను....యిదిగో ఈ పదిరూపాయలు తీసుకోండి! దీనితో మీ అవసరాలు తీరకపోయనికాదు...." ఆవేశంతో రాజు తన గదిలోకి వచ్చేశాడు. గదిలో సుగుణ లేదు. ఆమె తెచ్చిన పళ్ళెంమాత్రం అక్కడే ఉన్నది.

శేఖరం ఎప్పుడు వస్తాడా అని ఎదురు చూస్తూ కూర్చున్నాడు. అరనుకాగానే జరిగినదంతా చెప్పాడు.

'సుగుణ నిష్పలాంటిది' అని తన అభిప్రాయం వెలిబుచ్చాడు శేఖరం.

అప్పటినుంచి క్రమక్రమంగా రాజు హృదయంలో స్థానం ఏర్పరచుకున్నది సుగుణ. శేషయ్య మేష్టారు వస్తూతా మంచివాడేగాని పరిస్థితుల ప్రాబల్యానికి లొంగిపోయాడు. దరిద్రమనేది ప్రపంచంలో అన్నిటికంటే చెడ్డది. ఎంతటినీచమయినపనయినా చేయిస్తుంది. ఆయనకు తను హితోపదేశం చేసిన మాటలుంచీ అంత తరచుగా మాట్లాడటంలేదు. కోపం చేత నేమో నడుచువ్వాడుగాని అది కేవలం అజ్ఞచేత నేనని తర్వాత తెలిసింది.

సుగుణ యెడల ప్రేమానురాగాలు ఎంతవరకు అభివృద్ధి అయినాయంటే ఆమెనుతప్ప ఇంకవరినీ వివాహంచేసుకో కూడదనే నిశ్చయం దాకా వచ్చాడు రాజు. ఈ సంగతి తెలిసిన అతనిమిత్రులు అభినందించారు. శేఖరం....రాజు చేయబోతున్న పనిని మనస్ఫూర్తిగా పొగిడాడు.

రాజు తండ్రి ఈ వార్తవిని విలను అవతారం ఎత్తాడు.అయినా చలించలేదు రాజు. శేఖరం కాయకారం నడిపి చూశాడుగాని ఫలించలేదు. పైగా అతనివల్లనే తన కొడుకు ఇలాంటి పెడతోవన నడ్డాడని నిందించాడు. అమాయకుణ్ణి చేసి పాళ్ళబ్బాయిని వలలో వేసుకుని బలవంతాన తన కూతుర్ని యిచ్చి పెళ్ళిచేయటానికి సూస్తున్నాడని ఆ మళయాళపు రాక్షసిమీద చావా పేస్తానని చెంపలేసాడట రాజు తండ్రి.

ఎంతగొడవజరిగినాకాలాను సుగుణతో పెళ్ళిరుస్తంగా జరిపించాడు. శేషయ్య మేష్టారూ మిత్రులూ కలిసి.

'ఆదర్శ ప్రాయమయినది మీ వివాహం.'

'ప్రేమ వివాహాలను ప్రోత్సహించాలి.'

'కట్నాలపిచాశాన్నుండి మధ్యతరగతి కుటుంబీకులను కాపాడటానికి నేటి యువకులంతా పూనుకోవాలి.'

మొదలయిన నినాదాలు కోలాహలం మధ్య వారి వివాహం జరిగిపోయింది

అదంతా స్వప్నం! నేటిది యదార్థం! మిత్రుడు శేఖరానికి

* * *

డబ్బుతో సుఖాన్ని కొనుక్కోలేమని నువ్వు అప్పుడప్పుడు అంటూ ఉండేవాడివి అది అతిశయాలా నిజం! యీ పది సంవత్సరాలనుంచీ నా తెలివితేటలు ప్రయోగించి చాలాడబ్బు గడించాను, యింకా గడిస్తాను యిప్పటి నా ఆర్థిక స్థోమత నీకు బాగా తెలుసు....కాని....నే ననుభవిస్తున్న జీవితం నిస్సారంగా ఉన్నది మాయింట్లో నౌకరు కుర్రాడికి ఎప్పుడయినా దయతలచి ఐ షీ సుగా పావలా పైసలుయిస్తే వాడి ముఖం సంతోషంతో విప్పారి ఎంతో తృప్తిని అన దాన్ని కనపరుస్తాడు అటువంటప్పుడు నాకు నిజంగా ఈర్ష్యకలుగుతుంది పావలాతో వాకనుభవించబోయే దక్షిణ కానందమేఅయినా అప్పటిసంతోషం అనిర్వచనీయ మయినది....

నా సంపాదనతోనే వారు వచ్చిన పద్ధతిలో బంగళా కట్టించాను దట్టూ పూలతోట వేయించాను తోటలోని పూలు విరగబూచి నన్నుచూసి వెక్కిరిస్తున్నాయి....సుగుణను ఏ పరిస్థితుల్లో వివాహం చేసుకున్నానో నాకుతెలుసు! నేను చేసిన పనిని మా బంధువరంతా ఎవ్వరూ హర్షించకపోయినా, ఆదర్శ ప్రాయమయిన ఒక పని చేయగలిగాననే సంతృప్తి చెందాను కట్టుబట్టలతో బయటికి వచ్చేశాను.

సుగుణకోసం ప్రపంచంలో ఏ శక్తి నయినా సరే ఎదిరించడానికి సిద్ధపడ్డాను యిప్పటికయినా నాలో ఆమె యెడల ప్రేమ తగ్గిందని అపోహపడనక్కరలేదు.

పాప పనిపాప్పదయం, ముఖలోని అమాయకత, అది మాట్లాడే వచ్చీరాని మాటలు-యివే నాకు కొంతలో కొంత ఊరట కలిగిస్తూంటాయి అప్పుడప్పుడు. యిప్పుడు నేనున్న పరిస్థితిల్లో పాపే లేకపోతే నేను ఏమయి పోయేవాడినో తెలీదు. పాపకోసమే జీవిస్తున్నాను; సంపాదిస్తున్నాను. అసంతృప్తి,అసహనం అశాంతితో బాధపడుతున్నా నేను ఇంతకంటే ఏమి వ్రాయను! వీలుచూచుకుని ఒకసారి వస్తే హృదయంవిప్పి మాట్లాడుకుందాం. నీ రాకకు ఎదురుచూచే నీ....

రాజు.

లాయరు రాజు ఉత్తరం వ్రాయడం ముగించి కుర్చీలో వెనక్కు వాలాడు

'సాన్నా! అమ్మవిస్కిట్టుపెట్టమంటే కొట్టింది!' ఏడుస్తూవచ్చిన పాపను ఎత్తుకుని ఒడిలో కూచోపెట్టుకున్నాడురాజు ఎవరితోనో గట్టిగా మాట్లాడుతోంది సుగుణ.

నిట్టూర్చాడు రాజు. వాచీ చూచుకున్నాడు. కోర్టుకువెళ్ళ టయిమయింది పాపను ఎత్తుకుని అలమారదగ్గరకు తీసుకెళ్ళి డబ్బాలోని బిస్కెట్టు తీసి ఆమెకు ఇచ్చాడు.పాప చంకదిగి భయంభయంగా వెళ్ళి ఒక మూలకూచుంది బిస్కెట్లు తింటూ.

యింకా హోటలునుంచి కారియరు వచ్చినట్టు లేదు. గబగబ బట్టలు వేసుకున్నాడు. పెద్దుడోలోని కారు బయటకు తీశాడు.గేటులోంచి బయటకు రోడ్డు మీదకు వచ్చేప్పటికి వెనకనుంచి పాప పడుపు వినపడింది.

రాజు కారుదిగి లోపలికి వచ్చాడు.

'అమ్మ పుళ్ళీ కొట్టింది' ఏడుస్తూనే చెప్పింది పాప.

భోజనం చెయ్యకుండ కోర్టుకు వెళ్ళవలని వచ్చిందన్న కోపంతోపాటు వని పిల్లను అరవసరంగా కొట్టిచంపుతున్నందుకు మరీ కెచ్చిపోయాడు. కనకనుస లాడుతూ తిరువాలోబట్టలనిర్దుతున్నట్టు నటిస్తున్న సుగుణను చెంపమీద కసితీరా కొట్టి, పాపను ఎత్తుకుని తీసుకుపోయి కాటులో తన ప్రక్కన కూచోపెట్టుకుని కోర్టుకు వెళ్ళిపోయాడు.

సుగుణ అప్పటికి అతనితో మాట్లాడే వారంరోజులు దాటింది. తను కొట్టిన దెబ్బకు కిక్కురుమనలేదు! ఎందుచేతనో ఆమె అలా కనుమరుగుపోయింది. యింత మార్పుఆమెలో కలుగుతుందని ఎన్నడూ ఊహించలేదు.

కోర్టు ఆవరణలో కారును నిలిపి పాపను ఎత్తుకుని వెయిటింగురూములోకి వెళ్ళి కూచున్నాడు రాజు — పాపను ఒడిలో కూచోపెట్టుకుని.

పాప పదేపదే ప్రశ్నలు వేస్తున్నది వినుక్కోకుండ అన్నిటికి సమాధానం చెబుతున్నాడు.

ఇద్దరుముగ్గురు జూనియర్ లాయర్లు పాపను గురించి అడిగారు—ఆమెను కోర్టుకు తీసుకురావలసిన కారణం ఆరా తీయాలని.

'పాప పసేదో మీరు చూచుకోండిస్లీజ్! అనవసర విషయాలు మీ కెందుకు!' అన్నాడు రాజు.

సరదాగా అడిగిన ప్రశ్నకు యింత పెడసరంగా సమాధానం చెబుతాడని ఊహించని లాయర్లు వెళ్ళబోయి—తర్వాత ఏదో కుంభకోణం ఉండాలని సమాధాన పడ్డారు.

పాప పనిపోనీమో గొడవ చేస్తూంటే ఎత్తుకుని రాజు బయట వరండాలో వాసీపు తిప్పి తిరిగి రూములోకి వెళ్ళే సమయానికి అక్కడపరిన లాయర్లంతా పెద్దగా నవ్వుకుంటున్నారు....రాజును చూడగానే ఆపేశారు.

చీమలు పాకినట్లయింది రాజుకు—"పశ్చాత్తాపం తెలియని మనుషులు!" అనుకున్నాడు.

లంచి టయిములో హోటలుకు వెళ్ళి భోజనంచేసివల్చారు ఇద్దరూ సాయంత్రం దాకా ఎలాగో కాలక్షేపంచేసి ఇంటి దారి పట్టాడు.

సుగుణకు యి తవరకు తను పలోవమూ చెయ్యలేదు తనకు చెప్పికొంత, చెప్పకకొంతా చాలా డబ్బు వస్తువులు బట్టలు తండ్రికి చేరవేస్తున్నా గనేమీ అనలేదు ఆమెకు కష్టంగా ఉన్నదని పించిన ప్రతి పనినీ తప్పించడానికి మనుమలున్నాడు యిప్పుడు.వంట చేయక్కర్లేదు వంటమనిషి చేస్తుంది. ఈమధ్య ఆమెతో పోట్లాడి మాన్పించేసింది—హోటలునుంచి కారియరు వస్తున్నది తృప్తిగా. సుగుణకి యింటిని గురించి చేయవలసినవనే లేకపాలు! యింతసుఖం అనుభవిస్తున్నా ఆమెతో ఎందుకో యిరవయినాలుగ్గంటలూ చిరాకు భర్తమీద నిర్లక్ష్యం కన్నకూతురుమీద కనీ.

వారం ప్రతీరా సంగతి మామగారికి ఉద్యోగం అయిపోతుందట త్వరలో అరుగుబాటు కష్టంగా ఉందట అదుచేత అక్కడ కాపరం ఎత్తేసి కూతురిదగ్గరే వచ్చి ఉందామని వాళ్ళ ఉద్దేశమట ఒక నెల రోజులలో అంతా వచ్చేస్తారని

"మారుతి"

అదేదో పర్వ సామాన్యమయిన విషయమయినట్టుగా చెప్పింది సుగుణ.

తనతో సంప్రదించకుండ, కనీసం తనకు తెలియకుండా అందరూ కలిసిఒక నిర్ణయానికి రావడం రాజు అభిమానం దెబ్బతిన్నది. దానిమీద సుగుణను దురుసుగా మాటలు అనవలసి వచ్చింది.

'వాళ్ళంతా యిక్కడికి వచ్చేబదులు నెల నెలా కొంతడబ్బుగా పంపిస్తాను అక్కడేఉంటే మంచిది' అని తన ఉద్దేశ్యం చెప్పాడు

సుగుణకు అది వచ్చలేదు. వాళ్ళేమీ గతిలేకరావటంలేదు. మీకుయిష్టంలేదని తెలిస్తే అసలు రారు. మీరేమీ ధర్మంగా వాళ్ళకు డబ్బు పంపనక్కర్లేదు అంది.

అసలు అడజాతే అత అనిపించింది రాజుకు, ఆ పటాలమంతా యిక్కడ దిగితే తన జీవితమంతా వాళ్ళనే పోషించాలి, పిల్లల చదువులు, పెళ్ళిళ్ళు—ఎంత కలిగిన వాడయినా—అనవసరమయిన వాడర బండీ నెత్తిన వేసుకొని భరించడం కష్టం అయిన వాళ్ళతోపని డబ్బుపోయి శనివట్టినట్టు.

యివన్నీ అర్థంచేసుకునే పరిస్థితిలో లేదు సుగుణ ఎక్కువ చదువూ-గొప్ప అందమూ లేకనోయినా-అప్పటి ఆమె పరిస్థితికిలాలివడి ఆసామాన్యుడు ప్రేమగా మారి—ఆమెను వివాహం చేసుకున్నాడు ఐశ్వర్యమదం యిప్పుడామె కళ్ళు పూర్తిగా కప్పివేసింది.

యిప్పుడెన్ని అనుకుంటే ఏంలాభం! అంతా గత జలసేతు బంధనం.

కారిలో పెద్దహోటలు ముందు కారాపి లోపలికి నడిచాడు పాప చెత్తుకుని.

కాఫీ తాగున్నంతసేపు ఆలోచలు పరుగెత్తుతునే ఉన్నయి పాపను చూస్తే జాలేస్తుంది. దానికి అమ్మంటే భయం ఉను దగ్గరు లేకపాలు ప్రపంచాన్నే మరచిపోతుంది. తల్లి ప్రేమకు కూడ నోచుకోని పాపకు అటువంటి తల్లిఉంటే యేం లేకపోతేనేం. అక్కర్లేదు! ఆమె తోవ ఆమె చూసుకోవడం మంచిది వెళ్ళిసొమ్మని చెప్పేస్తాను కాదు....చెప్పను....చట్ట ప్రకారమే కెగతెంపులు చేసుకుంటాను, అంతకంటే గత్యంతరం లేదు!

ఈ ఆలోచనలతో నుదుటిమీద పట్టిన చెమట తుడుచుని, పాపను తీసుకుని—లేచి బిల్లు చెల్లించి-కారులో యింటికి బయలుదేరుతున్నాడు;

రాత్రింతాఆలోచించాడు. ఉదయం భోజనం చెయ్యకుండ వెళ్ళాడు తను—ఆ విషయమయి అడుగుదామన్నతలంపే లేదు సుగుణకు.

మర్నాడు లేవడమే ఆలస్యంగా లేచాడు తలంతా భారంగాఉంది. కాలకృత్యాలు తీర్చుకు వచ్చేటప్పటికి బల్ల మీద ప్లాస్కులో కాఫీ పెట్టిఉంది.

సాన్నా అంటుంటే కాఫీ ఉంది తాగు నేనూ యింకా తాగలే యిద్దరం తాగుదాం! అన్నది పాప

రాజు పానను ముద్దాడాడు.గ్లాసులో కాఫీపోసి ఆమెకు జాగింలాడు